టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని కలసిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పరిరక్షణ సమితి నాయకులు మంగళవారం టీటీడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డిని తాడేపల్లిలోని సుబ్బారెడ్డి నివాసంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సుబ్బారెడ్డి చేత ఆవిష్కరంపజేశారు. కార్యక్రమంలో సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్దానం ట్రస్టుబోర్డు చైర్మన్ కోట శ్రీనివాసకుమార్, వైసీపీ పరిరక్షణ సమితి నాయకులు జాగర్లమూడి యల్లమందరావు, జమ్మలమడక హనుమంతరావు, కుందుర్తి రాఘవరెడ్డి, రావినూతల వెంకటసుబ్బయ్య, చేబ్రోలు హనుమంతరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

ఎస్పీ మల్లిక గర్గ్‌కు ఎస్సై శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్‌ను కనిగిరి నియోజకవర్గ పరిధిలోనే ఉన్న హనుమంతునిపాడు మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై జి కృష్ణపావని సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా ఒంగోలు పట్టణంలోనే ఉన్న జిల్లా ఎస్పీ కార్యాలయం నందు ఎస్పీ మల్లిక గర్గ్‌ను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి ఎస్పీకి తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మల్లిక గర్గ్ ఎస్సై కృష్ణపావనిని అభినందించడం జరిగింది.

కొత్తపట్నం ప్రజలకు బాలినేని క్షమాపణ చెప్పాలి

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు : 80శాతం పూర్తయిన బకింహాం కెనాల్ బ్రిడ్జి పనులు పూర్తిచేయకుండా చోద్యం చూస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి కొత్తపట్నం మండల ప్రజలకు క్షమాపణ చెప్పాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు డిమాండ్ చేశారు. స్దానిక ఎన్టీఆర్ భవన్‌లో కొత్తపట్నం మండల నాయకులతో దామచర్ల సమావేశమయ్యారు. ఈసందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రనికి కార్యక్రమంలో భాగంగా బుధవారం కొత్తపట్నం గ్రామ పంచాయతీ లో వున్న బకింగ్హోమ్ కెనాల్ వద్ద నిరసన కార్యక్రమం చేయాలన్నారు. గత మన ప్రభుత్వంలో రూ.14కోట్ల తో మంజూరు చేసి 80శాతం మేరకు పనులు చేయడం జరిగినది, కానీ ఈ 5సార్లు ఏమ్మెల్యే రెండు సార్లు మంత్రి ఏమి చేసాడు అని అడుగుతున్నా, 4 సంవత్స రాలు గడుస్తున్నా 20శాతం పనులు కూడా చేయలేని బాలినేని కొత్తపట్నం ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి వద్దకు బుధవారం మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చంద్రబాబు నాయుడు రోడ్ షోలకు, సభలకు లక్షలాది మంది ప్రజలు ప్రభంజనంలా తరలి వస్తుంటే ఓర్వలేని వైసిపి ప్రేరేపిత తోపులాటలు తొక్కిసులాటలు చేయించి తప్పుడు సంకేతాలను సృష్టిస్తుందని ఆరోపించారు. కందుకూరు, గుంటూరు చంద్రబాబు నాయుడు సభల్లో జరిగిన అపస్ృతులు కేవలం పోలీస్, ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. ఒకవైపు ప్రజలు లక్షలాదిగా తరలివస్తుంటే రక్షణ కల్పించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ఇందుకు కారణ మన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని ప్రజలు రోడ్డుమీదికి రాకుండా మానేస్తారా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు సభలు రోడ్షోలు అడ్డుకునేందుకు ప్రభుత్వం 1861 యాక్ట్ ద్వారా జీవో విడుదల చేయడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు సభలు, రోడ్డు షోలతో పాటు జనవరి 26న జరిగే లోకేష్ బాబు "యువ గళం" పాదయాత్రను అడ్డుకునేందుకు కుట్రలో భాగమే జీవో అని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఇలాగే సీఎం జగన్మోహన్ రెడ్డి సభను ఆపగలరా అంటూ ప్రశ్నించారు. లోకేష్ బాబు చేపట్టే యువ గళం పాదయాత్రను ఎవరు అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. 400 రోజులు నాలుగు వేల కిలోమీటర్లు లోకేష్ పాదయాత్ర జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాకుల శ్రీనివాసరెడ్డి, రామచంద్రగౌడ్, పోలరాజు, నాళం నరసమ్మ, బలగాని వెంకటేశ్వర్లు,కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, పి.వెంకటేశ్వరెడ్డి,షైక్ కపిల్ బాషా, గార్లపాటి శ్రీనివాసరావు,మండల నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ వైఎస్ఆర్ పెన్షన్ అందించాలి

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : అర్హులందరికీ వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఈ పథకంలో భాగంగా పెంచిన నగదుతో కలిపి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మంగళవారం రాజమండ్రిలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. దీనికి అనుబంధంగా జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని లబ్ధిదారులకు నగదు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు, సాంప్రదాయ చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఇప్పటి వరకు ఇస్తున్న పెన్షన్కు రూ. 250/లు అదనంగా కలిపి ప్రతి నెలా రూ.2.750/ల చొప్పున ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి లబ్ధిదారులకు వీటిని అందించనున్నట్లు తెలిపారు. ఈ పెంపు వల్ల 2,45,165 మంది పెన్షనర్లకు రూ.67.42 కోట్ల మేరకు ప్రయోజనం కలిగిందని చెప్పారు. పెన్షన్ పొందడానికి అర్హులను ప్రతి ఆరు నెలలకు గుర్తించి ఆర్థిక ప్రయోజనం కల్పిస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో గత నెలలో కొత్తగా 9103 మందిని అర్హులుగా గుర్తించామని తెలిపారు. జిల్లాలో అన్ని కేటగిరీలలో కలిపి 2,86,075 మందికి రూ. 79.41 కోట్లను ఈ నెలలో చెల్లిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 2019 జూన్ నుంచి 2022 డిసెంబరు వరకు మొత్తం రూ.2977.50 కోట్లను విడుదల చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. బాబూరావు, మెప్మా పి.డి.రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు. పెన్షన్ పెంపు వివరాలతో ప్రభుత్వం రూపొందించిన గోడ పత్రికను ఈ సందర్భంగా వారు ఆవిష్కరించారు. తొలుత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కలెక్టర్, ఇతర అధికారులు పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.

అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టు కోసం భూముల పరిశీలన

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టు కోసం ఒంగోలు పరిసర ప్రాంతాలలోని భూములను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఒంగోలు, కొత్తపట్నం, మండలాలలోని అల్లూరు, మల్లేశ్వరపురం, కరవది, అగ్రహారం, చెరువుకొమ్ముపాలెం, వెంగముక్కపాలెం, సర్వే రెడ్డిపాలెంలలో ఆయన పర్యటించారు. సుమారు 500 ఎకరాల భూమి -కావాల్సి ఉన్నందున ఆ మేరకు భూముల లభ్యతపై ఆయన ఆరా తీశారు. ఆయన వెంట జాయింట్ కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్, ఆర్‌డిఓ విశ్వేశ్వ రరావు, హౌసింగ్ పి.డి. పేరయ్య, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్ఈ మర్దన్ అలీ, ఏ.పి.పి.పి.డి.సి. ఎల్.ఎస్.ఈ. సత్యనారాయణ, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు ఉన్నారు.

అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదానం

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో మాలధారులకు అన్నదానం కార్యక్రమం ఏలూరి విజయ చంద్రబాబు ధర్మపత్ని సావిత్రి కుమార్తె వెంకటకీర్తి, విరాళంతో మంగళవారం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నపూర్ణాదేవికి అష్టోత్రములు వల్లించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. శాశ్వత అన్నదాన దారపనేని చంద్ర శేఖర్‌కు దేవస్థాన గౌరవ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గుత్తి వెంకటరాజా స్వామి కావిటి వెంకటసుబ్బయ్యలు దుశ్వాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వామివారి చిత్రపటం స్వామివారి జీవిత చరిత్ర గ్రంథము దారపనేనికి అందజేశారు.

రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన జగన్

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సంక్షేమ పథకాలలో, అభివృద్ధిలో దేశం లోనే ఆదర్శవంతంగా ఉన్న ఆంధ్రప్రదే శ్‌ను అప్పుల కుప్పగా మార్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిదని కనిగిరి టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమైన సీఎస్ పురంలో రాష్ట్రానికి ఇదేమిఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని ఆయన పేర్కొన్నారు. మూడు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిలువునా ముంచేశారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి సంబంధిం చిన కరపత్రాలను పంచడం జరిగింది. అంతేకాకుండా ఎవరైనా గ్రామాల్లో ప్రశ్నిస్తే టీడీపీ నాయకులపై కక్షపూరితంగా కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య), టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సీఎస్‌పురం ఉప సర్పంచి పాములపాటి నరసయ్య, ఒంగోలు పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్‌బాషా, టీడీపీ నాయకులు బొబ్బూరి రమేష్, నాగిశెట్టి చినమాల కొండయ్య, చిన్న, చావా శేఖర్, షేక్ హాజీమలాన్, ముప్పాళ్ల నరసరాజు, పసుపులేటి గురుక్రిష్ణ, బత్తుల శ్రీను, పోకల రవిచంద్ర, చావా వెంకటేశ్వర్లు, బండారు వెంకటేశ్వర్లు, కొల్లు రవీంద్ర, పునుగుపాటి రవికుమార్, భువన వెంకటేశ్వర్లు, పఠాన్ నాయబ్ రసూల్, వార్డు మెంబర్ బత్తుల శ్రీనివాసులు, పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవ్వ తాతల ముఖంలో చిరునవ్వుల చూడాలి

ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

విశాలాంధ్ర-కురిచేడు : అవ్వ తాతల ముఖంలో ఆనందం చిరునవ్వులు చూడాలని మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2000 రూపాయలు ఉన్న ఆ పింఛన్‌ను ప్రతి ఏటా 250 రూపాయలు పెంచుకుంటూ పోతామన్న హామీని మీ బిడ్డలా నిలబెట్టుకుంటున్నాడని అవ్వ తాతల ముఖములో చిరునవ్వులు చూడాలని పెంచిన పింఛన్ను ఇచ్చేందుకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పై విధంగా అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వంలో బడ్జెట్‌లో ఉన్న ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని చూశా తప్పకుండా పాటించి నెరవేరుస్తున్నారని గత ప్రభుత్వంలో పింఛన్ల కోసం అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి నుండి వాలంటరీల పింఛన్ల దారిలో ఇంటి వద్దకే వచ్చి ఇచ్చే పరిస్థితి తెచ్చామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని లంచాలు లేని ప్రభుత్వమని అన్నారు. అనంతరం నూతన పింఛనుదారులకు 2750 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వట్టికూటి భవ్య ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, బెల్లం చంద్రశేఖర్, వైయస్సార్ పార్టీ నాయకులు రాష్ట్ర మత్స్యకారుల సలహాదారుడు షేక్ సైదా, బత్తుల వెంకటసుబ్బయ్య, గ్రామ సర్పంచ్ కేసనపల్లి కిష్టయ్య, బ్యాంకు పిడిసిసి బ్యాంక్ అధ్యక్షులు మరియు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కుల కోసం పోరాడిన మహనీయురాలు సావిత్రి భాయ్ పూలే

విశాలాంధ్ర-చీరాల : భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మహిళల చదువు కోసం అనేక పాఠశాలలు స్థాపించి ఉచితంగా విద్యను అందించిన మహనీయురాలు సావిత్రి భాయ్ పూలే అని అసఫ్ అలీ ఉర్దూ పాఠశాల ప్రదనోపాధ్యాయురాలు ఫైరోజ్ భేగం అన్నారు. మంగళవారం సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా అసాఫ్ అలీ ఉర్దూ పాఠశాలలో నివాళి అర్పించారు. ప్రదనోపాధ్యాయురాలు ఫైరోజ్ భేగం మాట్లాడుతూ మహిళా హక్కులే మానవ హక్కులని నినదించిన తొలి మహిళ సావిత్రి భాయ్ పూలే అని, మహిళలను చైతన్య పరచడానికి మహిళ సేవ మండల్ నీ స్థాపించారని అన్నారు. ప్రతి ఒక్కరు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ప్రజలకు వెన్నుపోటు

గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలం, అంబవరం గ్రామంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ టీడీపీ నాయకులు పూలమాల శాలువాలతో ఘనస్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి మూడున్నర ఏళ్ళ వైసీపీ పాలనలో పెరిగిన ధరలతో ప్రజలు పడుతున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలంతా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని, ఇచ్చిన హామీలను మరిచి ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలను వేధించటమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని, ప్రజా సంక్షేమం మరిచి రాష్ట్రంలో ప్రజా దోపిడీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వీర్ల అల్లూరయ్య, మండల తెలుగుయువత అధ్యక్షులు తలారి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు దూదేకుల దస్తగిరి, గుంఢ్రెడ్డి కుమారి, మాజీ ఎంపీటీసీలు బొమ్ము సుందరావు, తలారి లక్ష్మమ్మ, పేరం వెంకటేశ్వర రెడ్డి, ఎద్దుల చిన్న వెంకట రెడ్డి, వెంకట సుబ్బయ్య, కంచిపల్లి ఖాసీం పీరా, గుంఢ్రెడ్డి జగన్ మోహన్ రెడ్డి, పగడాల పుల్లయ్య, కొండా విజయ్, మండల క్లస్టర్ ఇంచార్జ్ కంకర వెంకట రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ బద్రి గోపాల్‌రెడ్డి, మరియు గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, రాచర్ల మండల అధ్యక్షులు కటికే యోగానంద్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ పెద్ద మస్తాన్, రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి బైలడుగు బాలయ్య, నంది శ్రీనివాసులు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోపారపు గోపాల్ రెడ్డి, అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, మండల అధ్యక్షులు దాసరి విజయరాజు, అధ్యక్షులు ఉలాపు బాల చెన్నయ్య పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పింఛన్ అవ్వా తాతలకు జీవనాధారం

దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దొనకొండలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దొనకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న వైఎస్ఆర్ పింఛన్ కానుక ఎందరో అవ్వా తాతలకు జీవనాధారంగా ఉందంటూ ఎమ్మెల్యే డా॥మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ అధ్యక్షతన జరిగిన నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవనోపాధికై వలసలకు వెళ్ళే కుటుంబాలలో ఇంటి వద్ద వదలిన వృద్ధులైన తల్లిదండ్రులకు వైఎస్ఆర్ పింఛన్ జీవనోపాధిగా ఉన్నట్లు గడప గడప కార్యక్రమంలో గుర్తించినట్లు తెలిపారు. అలాంటి పింఛను ప్రతి ఏడాది పెంచుకుంటూ నేడు రూ.2750 ప్రతి నెలా 1వ తేదిన అందిస్తున్నారని, వచ్చే ఏడాది రూ.3 వేలకు చేరనుందంటూ తెలిపారు. కుల, మత, వర్గాలకు అతీతంగా అర్హులైన అందరికీ పింఛన్ అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కు తుందన్నారు. వైఎస్ఆర్ పింఛన్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ సూచించారు. వలసలను నివారించేందుకు మండలంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని, తుఫాన్‌లో నష్ట పోయిన మిర్చి, పత్తి రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సభలో ఎమ్మెల్యేను కోరారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్న దేవానంద్, వైస్ ఎంపీపీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, మిట్టా కోటిరెడ్డి, జడ్‌పీటీసీ సుధాకర్, మాజీ జడ్‌పీటీసీ గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, ఎంపీటీసీ గుంటు అమ్మాజీ తదితరులు మాట్లాడిన వారిలో ఉన్నారు. ముందుగా సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కాలే వెంకటేశ్వరరావు, ఎంఈఓ ఎస్.సాంబశివరావు, ఈఓఆర్‌డీ ఎస్.డేవిడ్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

విశాలాంధ్ర-మద్దిపాడు : అర్హులైనటువంటి ప్రతి పేదవారికి పెన్షన్లు పంపిణీ చేయడమే లక్ష్యంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ధ్యేయమని స్థానిక ఎంపీపీ వాకా అరుణ- కోటిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు మండల పరిధిలోనే ఇనమనమెళ్లూరు గ్రామ సచివాలయం నందు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎంపీపీ వాకా అరుణ- కోటిరెడ్డి మాట్లాడుతూ అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించటమే వైయస్సార్సీపీ ప్రభుత్వం పని చేస్తుందని ఆమె అన్నారు. అనంతరం సచివా లయము నందు నూతనంగాను 22 పెన్షన్లు మంజూరు అయినటువంటి అర్హులకు నియమకా పత్రాలను, నెలవారి పెన్షన్ కింద 2750 రూపాయలను ఎంపీపీ వాకా అరుణ- కోటిరెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి ఈ. ఏడుకొండలు సచివాలయ కన్వీనర్ ఆకుల శ్రీను, దేవరపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మంగమూరి హరిబాబు, పంచాయతీ కార్యదర్శి కె విజయ, వెల్ఫేర్ అసిస్టెంట్ ఐ భార్గవి, వాలంటరీస్ పాల్గొన్నారు.

మాటిస్తే పూర్తిచేస్తాడంతే - ముఖ్యమంత్రిపై వరికూటి ప్రశంసలు

విశాలాంధ్ర - శింగరాయకొండ : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల మనిషి అని, ఆయన ఏదైనా మాట చెబితే తప్పక పూర్తిచేస్తాడని కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం నూతనంగా మంజూరయిన పెన్షన్‌లను లబ్ధిదారులకు పంపిణీచేశారు. ఈసందర్భంగా విడతల వారీగా పెన్షన్‌లు పెంచడం, వాలంటీర్ల ద్వారా వాటిని పంపిణీ చేయడం ఒక అద్భుతమైన ప్రక్రియ అన్నారు. వాలంటీర్ల వ్యవస్థ వలన పెన్షన్‌దారులు ఎంతో సౌఖ్యంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబుకు దమ్ముంటే జగన్ ప్రవేశపెట్టిన ఏఒక్క సంక్షేమపథకం అయినా రద్దు చేయగలరా అని ప్రశ్నించారు. జగనన్న పథకాల ద్వారా పేద ప్రజల కడుపులు నిండుతున్నాయని, ఓర్వలేని చంద్రబాబు ఏవేవో ఆరోపణలు చేస్తున్నారన్నారు. 287 కొత్త పెన్షన్‌లను లబ్ధిదారులకు వరికూటి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో జమీఉల్లా, ఎంపిపి శోభారాణి, వైస్‌ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపిటిసి అంబటి ప్రసాద్, సర్పంచ్ వనజ, పార్టీ నాయకులు యనమలమాధవి, పటేల్, సలీంభాషా, ఖాదర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్‌పై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలి

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని కేతగుడిపి పంచాయతీలో ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డిని సీసీ రోడ్ల గురించి అడగడం జరిగింది. దీంతో స్పందించిన ఎమ్మెల్యే గ్రామ సర్పంచ్ డి పెద్ద మస్తాన్‌తో సంప్రదించి 20 లక్షల రూపాయల నిధులతో ఆ పంచాయతీలో సిసి రోడ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. దీంతో సర్పంచ్‌కి కొందరు టిడిపి వార్డు మెంబర్లకు మధ్య సమన్వయ లోపంతో గ్రామ సర్పంచ్ ప్రారంభించిన సిమెంట్ రోడ్లపై జనవరి రెండో తేదీన సోమవారం స్పందనలో ఎంపీడీవోకు గ్రామంలో అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీంతో విశాలాంధ్ర జిల్లా పేజీలో అంతర్గత రోడ్లు నిర్మించాలని ఎంపీడీవోకు వినతి సీసీ రహదారులను తప్పు పట్టిన వార్డు మెంబర్లు, అనే శీర్షిక జనవరి 3న ప్రచురించడం జరిగింది. దీంతో స్పందించిన వైయస్సార్ పార్టీ గ్రామ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తర్లుపాడు ఎంపీడీవో కార్యాలయం చేరుకొని ఇన్చార్జి ఈవోఆర్‌డి కె సుభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కేతగుడిపి గ్రామానికి దూదేకుల పెద్ద మస్తాన్ సర్పంచి పదవి చేపట్టిన నాటినుండి తన సొంత నిధులతో పంచాయతీ అభివృద్ధికి ప్రజాభిష్టానుసారంగా ఎలాంటి లాభాపేక్షను ఆశించకుండా తన వంతు కృషి చేస్తున్నాడని దీన్ని చూసి కొందరు ఓర్వలేక సర్పంచ్‌పై బురద జల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో వై బ్రహ్మారెడ్డి, కే తిరుపతిరెడ్డి, ఎన్ రామయ్య, కే వెంకటరెడ్డి, ఏ తిరుపతమ్మ, వెంకటస్వామి, వెన్నా ఈశ్వరరెడ్డి, కనకయ్య, కొండయ్య, తిరుపతయ్యలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అద్దంకి : స్థానిక కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అధ్యాపకుల సంఘం రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రభాకర్ ఆవిష్క రించారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు సంఘం జిల్లా కార్యదర్శి డా.మహ్మద్ నయీమ్, అధ్యక్షులు అశోక్, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ భాను, అనిత, ప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాగులపాలెం జడ్పీటీసీకి నివాళులర్పించిన నేతలు

విశాలాంధ్ర-తాళ్లూరు : పర్చూరు మండలం నాగులపాలెం జడ్పిటిసి కొల్లా గంగాభవాని మంగళవారం మృతి చెందారు. గంగాభవాని అకాల మృతి సమాచారం తెలుసుకున్న తాళ్లూరు జడ్పీటీసీ మారం వెంకట్‌రెడ్డి ఆమె గ్రామంలోని గృహానికి చేరుకుని ఆమె పార్థీవదేహం వద్ద పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు జెడ్పిటిసి రత్నరాజు, దొనకొండ జడ్పిటిసి సుధాకర్‌బాబు పాల్గొన్నారు.

చోరీల నియంత్రణకు ప్రజలు సహకరించాలి

– ఎస్‌ఐ సుబ్బరాజు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు ఎస్‌ఐ సుబ్బరాజు దొంగ తనాలు నిరోధించేందుకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల ంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుంటే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఆలయాలలో ఆలయ నిర్వాహకులు హుండీలను భద్రపరచు కోవాలని అన్నారు. అంతేకాకుండా ఎప్పటికప్పుడు హుండీలో ఉన్న నగదు తీసి భద్రపరచుకోవాలని ఆలయానికి సీసీ కెమెరాలు లేకపోతే ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అంతకుముందు ఆలయా లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి పని చేయకుండా ఉంటే వాటిని మరమ్మతులు చేయించుకొని అందుబాటులోకి తెచ్చు కోవాలని విజ్ఞప్తి చేశారు. దొంగతనాలు నిరోధించేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

హరే రామ నామ సంకీర్తన

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలోని వింజనంపాడు గ్రామంలో శ్వేతా సమేత కోదండ రామస్వామి ఆలయంలో 69వ హరేరామ నామ సంకీర్తన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గత ఏడు రోజుల నుంచి అవధూతేంద్ర భక్త మండలి, గురుమూర్తి, వీరారెడ్డి, స్వర్ణ కోటేశ్వరరావు తదితరుల ఆధ్వర్యంలో హరే రామ నామమును ఆలయంలో ఏర్పాటు చేశారు,. చివరి రోజు పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాధినేని శ్రీనివాసరావు సాదినేని రంగారావు, తుబాటి శేషగిరిరావు, బాలకృష్ణ, సాదినేని శివశంకర్ రావు సాదినేని హరిబాబు, జి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

ట్రస్ట్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-చీరాల : ఆకలితో ఉన్న పేదవారికి అన్నం పెట్టడం అభినందనీయమని విరమల్లు బొద్దు అన్నారు. మంగళవారం దేవంగపూరిలోని గంగ భ్రమరాంబ సమేత నాగలింగేశ్వరస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బట్ట మోహనరావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలవాలని, బట్ట మోహనరావును చూసి మరికొంతమంది స్ఫూర్తి పొందాలని అన్నారు. అనంతరం ప్రవాస భారతీయులైన విరమల్లు, ప్రభావతి దంపతులను, ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో పరంజ్యోతి, రాజేష్, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కాకర్లలో పైర్ల పరిశీలన

విశాలాంధ్ర-అర్ధవీడు : మండలంలోని కాకర్లలో శనగ పైరును మండల వ్యవసాయాధికారి షేక్ మహమ్మద్ మంగళవారం పరిశీలించారు. శనగ పైరుకు వేరుకుళ్లు తెగులు ఆశించినట్లు గుర్తించారు. నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ రసాయన మందును వేర్లు తడిచేలా పిచికారీ చేయాలనీ ఏవో సూచించారు. ఏవో వెంట ఎంపీఓ నాగరాజు వున్నారు.

బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి

- బీసీలకు ప్రభుత్వం ఏం చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలి
- అలంకారప్రాయంగా బీసీ ఫెడరేషన్‌లు
- టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-ఒంగోలు : బిసిల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అని టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం టిడిపి బిసి సెల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమం ప్రారంభానికి ముందు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం నిర్వహణలో భాగంగా కందుకూరు ఘటనలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సమావేశానికి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు నందికనమ బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. డాక్టర్ నూకసాని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొని రావడమే లక్ష్యంగా బీసీలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. గడిచిన మూడున్నరేళ్లలో 26మంది బీసీలను జగన్మోహన్ రెడ్డి హత్య చేయించారని విమర్శించారు. బీసీల్లో 140 పైగా కులాలు ఉన్నాయని, టీడీపీకి బీసీలే వెన్నెముక అని, టీడీపీ బీసీ ల పార్టీ అని అన్నారు. బీసీలందరూ సమైక్యంగా కృషిచేసి రాజకీయంగా బలపడాలని నూకసాని సూచించారు. టీడీపీకి ముందు బీసీలను ఓటర్లుగానే చూశారని, కానీ ఎన్టీఆర్ వచ్చాక బీసీల స్థితిగతులపై సమీక్ష చేసి, బీసీలు రాజకీయ, ఆర్థిక, సామాజికంగా తీర్చిదిద్దాలని ఎన్టీఆర్ నిర్ణయించారని గుర్తు చేశారు. బీసీలకు మంత్రులు, ఎమ్మెల్యేలుగా టీడీపీ అవకాశం ఇచ్చిందని, యనమల రామకృష్ణుడు, కె.ఇ.కృష్ణమూర్తి, దేవేందర్ గౌడ్, కొల్లు రవీంద్ర లాంటి బీసీ నేతలకు ఉన్నత పదవులు ఇచ్చింది టీడీపీనే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరుబోయిన గంగరాజు, తమ్మిశెట్టి రమాదేవి, కార్యనిర్వాహక కార్యదర్శులు నలగాటి మల్లికార్జున నాయుడు, పెళ్ళూరి చిన్న వెంకటేశ్వర్లు, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడమే జగనన్న లక్ష్యం

లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న ఎంపీపీ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి హామీని నెరవేర్చడానికి నిరంతరం తపిస్తున్నారని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన వివిధ రకాల పెన్షన్లు పంపిణీలో భాగంగా మంగళవారం పోతవరం గ్రామంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్య అతిథులు గాఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి అంజలా, ఇన్చార్జి ఎంపీడీవో వేణు కుమారిలు పాల్గొన్నారు. ఎంపీపీ ఆధ్వర్యంలో గ్రామంలో పెంచిన పెన్షన్లుతో పాటు నూతన పెన్షన్లు ను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే గ్రామంలోని సీసీ రోడ్ల నిర్మాణానికి కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి అంజలా, ఇన్చార్జి ఎంపీడీవో వేణు కుమారి లను గ్రామ వైసిపి నాయకులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీలం రేణుక సురేష్, వైసీపీ సీనియర్ నాయకులు దాకా అంజిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ కన్వీనర్లు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్ల పెంపు హర్షణీయం

విశాలాంధ్ర-వెలిగండ్ల : వృద్ధులకు పెన్షన్ల పెంపు హర్షణీయమని వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోల్లా సుబ్రమణ్యం అన్నారు. మంగళవారం మండలంలో పలువురికి నూతన వృద్ధాప్య పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబాని ఆదుకునే లక్ష్యంతో అన్న మాటకు మాట తప్పని మడమ తిప్పని ఏకైక నాయకుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని పెన్షన్లు పెంచుతామని చెప్పి అవ్వ తాతలకు అన్న మాట ప్రకారం ప్రతి సంవత్సరం 250 రూపాయలు పెన్షన్లు పెంచుతూ మూడు సంవత్సరాలకి 750 రూపాయలు పెంచారని ఇటువంటి చెప్పినవి చెప్పినట్లు చేస్తున్న మన ముఖ్యమంత్రికి అన్నివేళలా రుణపడి ఉంటామని ఈ క్రమంలో ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆకుల రాజ్కుమార్ యూత్ అధ్యక్షులు తాతపూడి నాని వాలంటరీ మురళి పెన్షన్ దారులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత, వేతన సమస్యలకు పరిష్కారం చూపండి

విశాలాంధ్ర-అద్దంకి : ఉద్యోగ భద్రత కల్పించేందుకు చొరవచూపాలని 108 వాహన సిబ్బంది ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. మంగళవారం అద్దంకి వచ్చిన ఎమ్మెల్యే రవికుమార్‌ను కలసిన 108 వాహన సిబ్బంది తమకు ఉద్యోగ భద్రత, వేతన సమస్యలు, విధుల నుంచి తొలగించిన వారికి తిరిగి పోస్టింగ్ అంశాల గురించి ఎమ్మెల్యేకు వివరించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఒంగోలు డివిజన్ కార్యదర్శి పి.హరిబాబు, 108 సిబ్బంది మహేంద్ర, ప్రవీణ్‌కుమార్, రామాంజనేయులు పాల్గొన్నారు.

దోర్నాల ఉన్నత పాఠశాలకు దాతల చేయూత అభినందనీయం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల ఉన్నత పాఠశాలకు యోగా మ్యాట్స్, వాలీబాల్స్, యాంప్లి ఫైయర్‌ను దాత బహుకరణ పెద్ద దోర్నాల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు దాత జనుకూటి జాను బాబు (ఫిలిం డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్) క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, చేయూత నిస్తూ పాఠశాలకు లక్ష రూపాయలు విలువ చేసే క్రీడా సామాగ్రి అయిన యోగా మ్యాట్స్ -120, వాలీబాల్స్ -8, నెట్స్ - 2, మరియు పాఠశాలకు అవసరమైన యాంప్లి ఫైయర్ మైక్ సెట్ బహూకరించారని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పి.శ్రీనివాసులు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు షేక్. అబ్దుల్ సలాం మరియు ఫిజికల్ డైరెక్టర్ పి రామానాయక్, యస్ సుబ్రహ్మణ్యం తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద క్రీడాకారులకు - దాతల చేయూత అభినందనీయం అన్నార ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు షేక్.అబ్దుల్ సలాం మాట్లాడుత విద్యాలయం అభివృద్ధికి - దాతల సహకారం ఎంతో అవసరం అని, పూలల్లో సువాసన - మనసుల్లో యోగ్యత దాచిన దాగవు, యోగ్యత ఉన్న వ్యక్తులు సాయం చేస్తూనే ఉంటారన్నారు. ధర్మదాత అయిన జనుకూటి జానుబాబు మాట్లాడుతు ఇచ్చిన క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకొని, మంచి శిక్షణ పొంది, క్రీడల్లో రాణించి, మంచి క్రీడాకారులుగా మరియు మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పూలమాలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసులు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు షేక్ అబ్దుల్ సలాం, ఎన్.శ్రీనివాసులు, విజయ మాణిక్యం, మరియు ఫిజికల్ డైరెక్టర్ పి. రామానాయక్, ఎస్. సుబ్రహ్మణ్యం, యోగా మాస్టర్ ఎ.మహేష్‌రెడ్డి, షేక్ ఆయూబ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయేతర సిబ్బంది, వైఎస్ఆర్పిపి నాయకులు సింగ నాగరాజు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారుడి వైద్యానికి శివం ఫౌండేషన్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితమైన ఓ క్రీడాకారుని కుటుంబానికి శివం ఫౌండేషన్ ఆర్థిక చేయూతనందించింది. వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆ పేద కుటుంబానికి అండగా నిలిచారు. ఒంగోలులోని అంబేద్కర్ భవన్ వద్ద ఇందిరా కాలనీకి చెందిన టాక్సీ డ్రైవర్ మెడ బలిమి వాసు, అక్సా కుమారుడైన కబడ్డీ క్రీడాకారుడు వంశీకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైనాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చెయ్యి కాలు విరగడంతో పాటు, మెదడుకు రక్త ప్రసరణ చేసే రక్తనాళాలు దెబ్బతిని మంచానికే పరిమితమై అచేతనంగా పడి ఉన్నాడు. ఆ పేద తల్లిదండ్రులు ఆరు లక్షలకు పైగా అప్పులు చేసి ఇతని వైద్యానికి ఖర్చు చేశారు. వంశీకృష్ణ వైద్యం కోసం శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు ద్వారా కుటుంబ సభ్యులకు అందించి, మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మారెళ్ళ మాట్లాడుతూ వంశీకృష్ణ మందులకు సంబంధించి ప్రతి నెల సహాయం చేస్తామని, త్వరలోనే కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిక్కాల కిరణ్ కుమార్, రామకృష్ణ, హాజరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

విశాలాంధ్ర-ముండ్లమూరు : భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయుని సంఘ సేవకురాలు అయిన సావిత్రిబాయి పూలే 192వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ కే పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారంటే దానికి ఆ రోజు సావిత్రిబాయి చేసిన కృషే కారణమన్నారు. మహిళలు చదువుకున్నపుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అసమానతలు తొలగిపోతాయని భావించి వారికి విద్యను అందించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే అని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ శ్రీవిద్య, వైవి సుబ్బారావు, ఎస్ వెంకటేశ్వర్‌రెడ్డి, టి జానకి రామయ్య, ఎం తులసి, బి వేణుగోపాల్, టీ అశ్విని, ఎం హరిబాబు, ఎం శివ నాగేశ్వరి, జి గ్రేస్ ఇవాంజిలిన్, సిహెచ్ అనురాధ, ఆర్ రాఘవరావు, టి వెంకటేశ్వర్లు, వై.చాంద్‌భాషా, కె.రామారావు, బి లక్ష్మీనారాయణ, ఎస్.సుజాత, జి.రమ్యశ్రీ, ఎం నరసింహారావు, సిహెచ్ యమలేశ్వరాచారి, సిహెచ్ ఎలీషా, వి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల వైసీపీ సీనియర్ నాయకులు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి. ముండ్లమూరు సొసైటీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రెడ్డి లు మంగళవారం కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే దర్శికి చేరుకోవడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.

చదువుల తల్లి సరస్వతి సావిత్రిబాయి పూలే

విశాలాంధ్ర-వెలిగండ్ల : చదువుల తల్లి సరస్వతి సావిత్రిబాయి పూలే అని విద్యాధికారి దాసు ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని రామగోపాలపురం ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి నిరంతరం కృషిచేసి విద్యాబుద్ధులు నేర్పించిన మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలు బక్క మేరీ విజయకుమారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఆకుల రవికుమార్, జుటికే డానియల్, కుమ్మరి కుంట మోహన్, తాతపూడి డానియల్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, కె.వి నరసయ్య నగర్ నందు ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం కోయిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బుజ్జి ప్రభుత్వం అందించిన ట్యాబులను పిల్లలకు పంపిణీ చేశారు. విద్యార్థులు ట్యాబ్‌లలో ఉన్న అంశాలను చక్కగా వినియోగించు కొని విద్యాపరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు వి. వెంకటరావు అధ్యక్షత వహించారు. ఎంపీటీసీ గోన్ వెంకటేశ్వర్ రెడ్డి, నారాయణస్వామి ట్రస్ట్‌బోర్డ్ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ ఇరగని మాధవరావు, ఉప సర్పంచ్ తీకణం బాబురావు, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

త్యాగరాజ ఆరాధన మహోత్సవం

విశాలాంధ్ర-పామూరు : నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ స్వామి 175 ఆరాధన మహోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం నుండి శ్రీ మదన వేణుగోపాలస్వామి దేవస్థానం వరకు శ్రీ త్యాగరాజస్వామి పటాన్ని మేళతాళాలతో ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయిబ్రాహ్మణ సేవా సంఘం కార్యదర్శి రాగిపాటి సుధాకర్, మండల అధ్యక్షులు పసుపులేటి మస్తాన్, జిల్లా కమిటీ, మండల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

4న సీపీఐ విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం నియోజకవర్గ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య అధ్యక్షతన పట్టణంలోని పూల సుబ్బయ్య శాంతిభవన్లో ఈనెల నాలుగో తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని పట్టణ సీపీఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఈశ్వరయ్యలు హాజరవుతారని అన్నారు. కావున ఈ సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పార్టీ కార్య కర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గత మూడు సంవత్సరాల కాలంలో పార్టీ చేపట్టిన వివిధ కార్య క్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం కొనకనమిట్ల, పొదిలి, తర్లు పాడు మండలాలకు చెందిన పార్టీ కార్యకర్తలు హాజ రవుతారని పార్టీ పట్టణ కార్యదర్శి పెద్దన్న తెలిపారు.

ఒంగోలులో బీసీల విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఒంగోలు నందు బీసీల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరు మౌలాలి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో, రాష్ట్రంలో బీసీల ఎదుర్కొంటున్న సమస్యలపై పార్లమెంటు స్థాయిలో నూకసాని బాలాజీతో చర్చించడం జరిగిందని ఈ క్రమంలో రాష్ట్రంలో బీసీల పాత్ర కీలకం కానున్నట్లు తెలిపారు. ఈ అనంతరం నూకసాని బాలాజీని, రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షురాలు రమాదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాజు జిల్లా బీసీల అధ్యక్షులు నందికలను బ్రహ్మయ్య, కోఆర్డినేటర్ చంద్రశేఖర్ యాదవ్‌లను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం నుంచి తాళ్లూరి రమణయ్య, మహేష్, మాల్యాద్రి, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



విశాలాంధ్ర-రాచర్ల : మండల కేంద్రంలోని స్పందన విద్యాసంస్థలనందు జన విజ్ఞాన వేదిక నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీని జేవీవీ గిద్దలూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి యం శ్రీనివాసులు, రాచర్ల మండల అధ్యక్షులు యస్ మధుసూధన్‌రెడ్డి మరియు రాచర్ల మండల ప్రధాన కార్యదర్శి పి సుధీర్ కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్పందన విద్యాసంస్థల ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు చైతన్య స్ఫూర్తి సావిత్రిబాయి పూలే

విశాలాంధ్ర-కనిగిరి : మహిళలకు చైతన్య స్ఫూర్తి సావిత్రిబాయి పూలే దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు. మంగళవారం కనిగిరిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూలే సేవా సమితి అధ్యక్షులు దేపురి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, బిటిఏ జిల్లా అధ్యక్షులు దాధల శ్రీనివాసులు, మాజీ బిటిఎ నాయకులు ప్రతాప్, లక్కు పోగు ఆంటోనీ, పివి శేషయ్య, పెద్దన్న, చెంచులు ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

సకాలంలో జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-దొనకొండ: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, పింఛన్‌దారులకు ప్రతి నెలా 1వ తేదిన జీతాలు చెల్లించడంలో పూర్తిగా విఫలమవుతుందని పీడీఎఫ్ ఎంఎల్‌సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. స్థానిక యుటీఎఫ్ కార్యాలయంలో ఆయన గ్రాడ్యుయేట్లతో సమావేశమై మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సీపీఎస్ డబ్బు, పీఎఫ్, ఏపీజీఎల్ఐ సొమ్ములు ప్రభుత్వం తీసుకుని లోను పెడితే నేడు చెల్లించలేని స్థితిలో ఉందన్నారు. ఆధాయ మార్గాలు చూడకుండా ఆర్థిక అస్తవ్యస్త విధానాలతో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందన్నారు. అస్తవ్యస్త నిబంధనలతో బదిలీలు, ప్రమోషన్‌లు జరగకుండా ఉపాధ్యాయులను గందరగోళ పరుస్తుందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్న హామీ మరచిందని, కేజీబీవీ టీచర్లకు 2016 తర్వాత జీతాలు పెంచలేదన్నారు. తమను ఓటు వేసి గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో యుటీఎఫ్ నాయకులు టి.రాజశేఖర్, టి.కోటిరెడ్డి, కె.వెంకటేశ్వర్లు, కె.సంపత్‌కుమార్, ఈ.రోశయ్య, బి.అంజినాయక్, బి.వెంకటేశ్వర్లు, యం.వెంకటరెడ్డి, డి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - శింగరాయకొండ : సీజనల్ వ్యాధుల పట్ల ఆషావర్కర్లు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సరస్వతి ఆషావర్కర్లకు సూచించారు. స్థానిక శింగరాయకొండ ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం ఆషాడే నిర్వహించారు. డాక్టర్ చైతన్యకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భవతుల నమోదులో ఆషావర్కర్‌లు శ్రద్ధ వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిహెచ్‌ఓ సోమేశ్వరరావు, ఆరోగ్యపరిరక్షకుడు సయ్యద్ మసూద్ అలీ, రాఘవ ఆదిలక్ష్మి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

పీఎన్‌సీఏలో ఘనంగా పూలే జయంతి

విశాలాంధ్ర - శింగరాయకొండ : స్త్రీవిద్యకోసం పరితపించిన వ్యక్తిగా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచిపోతుందని పిఎన్‌సిఏ కరస్పాండెంట్ గీతారాణి అన్నారు. స్తానిక పిఎన్‌సిఏ కళాశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ గీతారాణి మాట్లాడుతూ పూలే దంపతులకు నేటి భారత ప్రజానీకం రుణపడిఉంటుందన్నారు. వారి చూపిన చొరవతోనే నేడు మహిళలు విశేషంగా విద్యలో రాణిస్తున్నారన్నారు. మొదటి ఉపాధ్యాయనిగా సావిత్రిబాయి గుర్తుంచుకోవాలన్నారు. ఈకార్య క్రమంలో చైర్మన్ శ్రీనివాసరావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-అద్దంకి : సావిత్రిబాయి పూలే 92వ జయంతి వేడుకలను మంగళవారం స్దానక ప్రకాశం ప్రభూత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ముఖ్య అతిధిగా హాజరైన పట్టణ ఎసై ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఆరోజుల్లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు వ్యతిరేకంగా సావిత్రిబాయి పోరాడారని, ముఖ్యంగా మగవారితో సమా నత్వం కోసం మహిళలకు హక్కులు ఉండాలని డిమాండ్ చేస్తూ వాటి సాధన కోసం నిరంతరం కృషి చేశారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరరాఘవరావు, జ్యోతి చంద్రమౌళి, జనవిజ్ఞాన వేదిక నాయకులు కె.రఘుచంద్రబాబు పాల్గొన్నారు.

నూతన పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని భోగనంపాడు పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో మంగళవారం వైయస్సార్ పార్టీ నాయకులు నూతన పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. అయితే పంచాయతీ పరిధిలో ఆరు పెన్షన్లు పంపిణీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక జగన్మోహన్‌రెడ్డి అర్హులైన వారందరికీ పెన్షన్ ఇస్తున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం 2500 ఉన్న 2,750 రూపాయలకి పెంచడం జరిగింది. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంలో వైయస్సార్ పార్టీ ముందు ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన నాయకుడు పిల్లి తిరుపతిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కొండలరావు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మేదరమెట్లలో శ్రీ భ్రమరా టౌన్ షిప్ కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-కొరిశపాడు : మండలంలోని మేదరమెట్ల గ్రామంలో శ్రీ భ్రమర గ్రూప్ సిటీ గేటెడ్ కమ్యూనిటీ టౌన్షిప్ విల్లాస్ పల్లె ప్రాంతాలకు అతి చేరువలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలకు మంచి మెరుగైన ఆధునిక పద్ధతులతో హంగులతో సౌకర్యాలతో ప్రతి ఇల్లు తల్లిగా భావించే ఆనందించే ప్రతి ఒక్కరికి అందించే కానుకగా అందుబాటు ధరలకు అనుకూలంగా సదుపాయాలను సమకూరుస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న శ్రీ భ్రమర టౌన్షిప్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల క్రీడాకారులకు సంక్రాంతి వేడుకలతో పల్లె ప్రాంతాలకు సామాజిక కార్యక్రమాల్లో భాగంగా ఈ పోటీలను నిర్వహిస్తుండడం చాలా సంతోషాన్నిస్తుందని శ్రీ భ్రమరా టౌన్షిప్ మేనేజర్ సాయి శంకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలతో స్వాగతం పలుకుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ నెల 6,7,8 తేదీలలో ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ మరియు ప్రకాశం కబడ్డీ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కబడ్డీ పోటీలను తిలకించడానికి శ్రీ భ్రమర చుట్టుపక్క ప్రాంత గ్రామాల ప్రజలు అందరూ ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్ర భాస్కరరావు మాట్లాడుతూ ఈ కబడ్డి పోటీలను నిర్వహిస్తున్న శ్రీ భ్రమరా టౌన్షిప్ నిర్వాహకులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీలలో రెండు తెలుగు రాష్ట్రాల కబడ్డీ జట్టు పాల్గొంటారని పల్లె ప్రాంత క్రీడా అభిమానులకు క్రీడాకారులకు విద్యార్థులకు యువ జనులకు వయోజనులకు ఆనందం కలిగించే ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆనందదాయకం. ఈ కబడ్డీ పోటీలలో మొదటి బహుమతిగా లక్ష రూపాయలు రెండవ బహుమతిగా 75 వేల రూపాయలు మూడో బహుమతిగా 50వేల రూపాయలు నాలుగో బహుమతిగా 25 వేల రూపాయలు గెలుపొందిన వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా బెస్ట్ డిఫెన్స్ అవార్డు బెస్ట్ రైడర్ అవార్డు మరియు టోర్నమెంట్ బెస్ట్ ప్లేయర్ అవార్డు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్యత శ్రీ భ్రమర టౌన్షిప్ జనరల్ మేనేజర్ ఎస్ఎస్ మీడియా చేరెడ్డి శ్రీనివాస్ చేయదలచి ఉన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీ పుర వాతావరణం కలిగించాలని భావనతో ఈ మేదరమెట్ల ప్రాంతంలో ఇంత పెద్ద వెంచర్ వేయడం ప్రజలందరూ శ్రీ భ్రమర గ్రూప్ సిటీ మీద నమ్మకంతో భాగస్వాములు అవ్వడం వారి ఆనందములు పాలుపంచుకునేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పండుగ వాతావరణంలో దేశ విదేశాల నుంచి తెలుగు ప్రజలు అందరూ ఒకచోట చేరి ఆనందంగా గడిపే క్షణాలను మనందరి మధ్య మన కళ్ళ ముందు ఉంటుంటే ఆ ఆనందానికి అంతులేని వెల కట్టలేని మంచి శుభ పరిణామం అని చెప్పుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబాలెం గ్రామ నివాసి ఎన్ఆర్ఐ శైలేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం అంతేకాకుండా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈరోజు కబడ్డీ పోటీలు లోగో మరియు పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా వైస్ ప్రెసిడెంట్ నర్ర గోపాలరావు కోశాధికారి దాసరి రమేష్ కోఆర్డినేటర్ పంతంగి ఆంజనేయులు మరియు శ్రీ భ్రమరా గ్రోత్ సిటీ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆనంద డోలికల్లో తేలియాడాలి

- భ్రమర టౌన్ షిప్ మేనేజర్ సాయి శంకర్

మేదరమెట్ల పరిసర ప్రాంతం ప్రజలకు మరియు సంక్రాంతి పండుగకు దేశ విదేశాల నుంచి విచ్చేయుచున్న మా ఆత్మీయ అతిథులకు మేము నిర్వహించే ఈ రెండు రాష్ట్రాల కబడ్డీ పోటీలలో పాల్గొని మా భ్రమర గ్రోత్ సిటీలో అందరికీ ఆహ్లాదకరమైన సరసమైన ధరలలో ప్లాట్లను ఏర్పరిచి నిర్మించ దలచిన మా యజ్ఞానికి దోహదపడాలని కోరుతూ మా ఆహ్వానాన్ని మన్నించి మాయి పోటీలలో పాల్గొని సంక్రాంతి శోభతో ప్రతి ఒక్కరు ఆనంద డోలికల్లో మునిగి తేలాలని భ్రమర టౌన్ షిప్ మేనేజర్ సాయి శంకర్ కోరారు.

వైసీపీ 25 సీట్లు కూడా గెలవలేదు

- మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్

విశాలాంధ్ర-ఒంగోలు : 2024 ఎన్నికలలో అధికార వైసీపీ పార్టీ 25 సీట్లు కూడా గెలవలేదని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ జోస్యం చెప్పారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతా మోహన్ మీడియా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార వైసీపీ పట్ల ప్రజలలో అసంతృప్తి గత రెండు నెలలుగా విపరీతంగా పెరిగిపోయిందన్నారు. అలాగే టిడిపి కూడా అదే స్థాయిలో సానుకూలత కూడా లేదన్నారు. కేవలం జనం చూసి టిడిపి అధికారంలోకి వచ్చినట్లు భ్రమ పడుతుందన్నారు. కొంచెం కష్టపడితే 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ప్రజలను కాంగ్రెస్ పట్ల సానుకూలంగా ఆలోచించటం ప్రారంభించారన్నారు. ప్రకాశం జిల్లా ఏర్పడి నాటి నుండి నేటి వరకు జిల్లా ఏరంగంలోనూ అభివృద్ధి చెందలేదన్నారు. ఒక్క పరిశ్రమ కాని, ప్రాజెక్టుగాని జిల్లాకు రాలేదన్నారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ ప్రకాశం జిల్లాకు రామాయపట్నం పోర్టు రాకుండా 30 మంది కేంద్ర మంత్రుల చేత సంతకాలు చేయించి దుగ్గిరాజుపట్టణానికి తీసుకుపోయానని, అప్పుడు మంత్రిగా ఉన్నప్పుడు తన నియోజక వర్గం అభివృద్దే తన లక్ష్యమని, అందుకోసం పనిచేశానన్నారు. ప్రకాశం జిల్లాను అభివృద్ధి చేసుకోవటంలో ఇక్కడి ప్రజాప్రతినిధులు విఫలమయ్యారన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ వర్గపోరాటాలతోనే నడుస్తూ ఉంటుందన్నారు. అందులో భాగంగా జిల్లాలో కూడా కాంగ్రెస్ పార్టీలో వర్గాలున్నాయన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : మంగళవారం ఉదయం విద్యుత్ సౌదా వద్ద సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా ఏపీ ఎలక్ట్రిసిటీ బహుజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఒంగోలు ఎమ్మెల్యే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని ఏపీ ఎలక్ట్రిసిటీ బహుజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి ఎన్ సువర్ణ కుమారి, జనరల్ సెక్రెటరీ తేళ్ల అంజయ్య పుష్పగుచుంతో ఆహ్వానించగా సావిత్రిబాయి పూలే నూతన విగ్రహాన్ని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించి ఏపీ ఎలక్ట్రిసిటీ బహుజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులతో ఊరేగింపుగా అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసినటువంటి డైరీ ఆవిష్కరణలో పాల్గొని ప్రసంగిస్తూ సావిత్రిబాయి పూలే 1831 వ సంవత్సరంలో జనవరి మూడవ తేదీన సతారా జిల్లా ఖండాల ప్రాంతంలో గల గ్రామ శివారు నయగావ్ నందు లక్ష్మీబాయి ఖండోజి దంపతులకు జన్మించారని తన 9వ ఏటా 1840లో మహాత్మ జ్యోతిరావు పూలతో వివాహం జరిగి వివాహానంతరం భర్త ప్రోత్సాహంతో విద్యావంతురాలై భారతదేశంలో బాలికల కోసం మొట్టమొదట పాఠశాలను 1851లో మహాత్మా పూలే చే స్థాపించబడి ఉపాధ్యాయునిగా సావిత్రిబాయి తొలి మహిళా ఉపాధ్యాయురాలినిగా చరిత్రకెక్కిందని తెలిపారు మహిళల్లో చైతన్యం పెంపొందించేందుకు మహిళా సేవా మండలి ప్రారంభించి అంటరానితనం నిర్మూలన స్త్రీ సమస్యల పరిష్కారం కోసం పాటుపడిందని తెలిపారు 1896లో ప్లేగు వ్యాధి బారిన పడిన పిల్లల కోసం ఆమె వైద్య శిబిరాలు నిర్వహించి ప్లేగు వ్యాధి సోకిన ఒక పిల్లవానికి సేవ చేస్తుండగా ఆమెకు కూడా ఆ వ్యాధి సోకి 1897 మార్చి 10వ తేదీన తుది శ్వాస విడిచారని ఆ మహాతల్లి త్యాగం నిరూపమానమైనదని అటువంటి మహానీయురాలు జయంతి జరుపుకోవాలని మనకెంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఏపీ ఎలక్ట్రిసిటీ బహుజన ఉద్యోగుల సంక్షేమ సంఘానికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారి సమస్యలు పరిష్కరించేందుకు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీజీఎంలు వి సురేష్ కుమార్, డీఎస్ వరకుమార్, ఎం రవీంద్ర, కేవిజి సత్యనారాయణ ఎస్ఈ ఆపరేషన్, పి.చంద్రశేఖర్ కంపెనీ ప్రెసిడెంట్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఒంగోలు డివిజన్ అధ్యక్షులు ఏ శివనాగేశ్వరరావు, కార్యదర్శి బి జాన్, జనరల్ సెక్రెటరీ ఉచ్చూరి రాజు, జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తదనంతరం ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉద్యోగులకు సత్కారాలు అభినందన కార్యక్రమం జరిగింది.

పెరటి కోళ్ల పెంపకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-అద్దంకి : పెరటి కోళ్ళ పెంపకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత చేరూరుతుందని ఎంపిపి అవిశన జ్యోతి అన్నారు.మంగళవారం స్దానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయం నందు లబ్ధిదారులకు పెరటి కోళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఒక్కో లబ్ధిదారుకు 12 కోడి పిల్లలు,30 కిలోలు దాణా, మెడికల్ కిట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, ఏపిఎమ్ కోటేశ్వరరావు, సీసీలు, విఓఏలు పాల్గొన్నారు.

పెంచిన పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-టంగుటూరు : పెంచిన పెన్షన్లు పంపిణీ మండల కేంద్రమైన టంగుటూరులోని పంచాయతీ ఆవరణంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పెంచిన పెన్షన్లను నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్‌బాబు చేతుల మీదగా పెన్షన్లు అందజేశారు. అశోక్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి మాట ఇచ్చిన మాటకు నిలబడి పంపిణీ చేస్తున్నారని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఇళ్ల స్థలాలు ఇస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. రానున్న రోజుల్లో మరల జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నికవుతారని అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటా పందులు కోటేశ్వరమ్మ మండల స్థాయి నాయకులు, ఎంపీడీవో అజిత పంచాయతీ కార్యదర్శి జగదీష్‌బాబు చింతపల్లి హరిబాబు కొమ్ము ప్రభాస్ మాజీ సర్పంచ్ పుట్ట వెంకటరావు, కార్యకర్తలు కొత్త పెన్షన్ దారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : అర్హులందరికీ పార్టీలకుతీతంగా పారదర్శకంగా పింఛన్లను మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ ఆధ్వర్యంలో సర్పంచ్ అల్లూరి రాగమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి చేతుల మీదుగా నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు, వితంతులు, దివ్యాంగులకు ప్రతి ఏడాది పెంచుతూ 2750 రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. వచ్చే సంవత్సరానికి మూడు వేల రూపాయలు చేయడం జరుగుతుందన్నారు. కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ప్రతినెల 1వ తేదీ ఇంటి దగ్గరికి పింఛన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డి బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ షేక్ రసీదు, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మండలంలో పర్యటించిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకాశం జిల్లా డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ మాధవి లత మంగళవారం తాళ్లూరు మండలంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె తూర్పు గంగవరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను సందర్శించి రికార్డులను, రోగులకు అందిస్తున్న సేవలను గురించి తెలుసుకొని ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. వైద్యశాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి వైద్యాధికారి డాక్టర్ బి రత్నం ఆమెకు వివరించారు. తదుపరి మండల కేంద్రమైన తాళ్లూరులోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. వైద్యశాల పరిధిలోని మల్కాపురం గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ సేవలను పరిశీలిఎంచి, వైద్య సిబ్బందిని అడిగి అక్కడ అందుతున్న సేవలు గురించి పూర్తిగా తెలుసుకున్నారు. తదనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజన పదార్థాలు అందుతున్నట్లు ఆమె గుర్తించారు.

బీసీ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతి

విశాలాంధ్ర-గిద్దలూరు : భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రి బాయి పూలే 192వ జయంతి వేడుకలు బి.సి. సంఘాల ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలో ఘనంగా జరిగాయి. బి.సి. సంఘాల నాయకులు గిద్దలూరు పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయం వద్ద గల శ్రీమతి సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కంచర్ల కోటయ్య గౌడ్ మాట్లాడుతూ స్త్రీలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలకు చదువు ఒక్కటే ఆయుధం అని 1848 జనవరి 1వ తేదీన పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలలను ప్రారంభించి స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిని సావిత్రి బాయి పూలే అని చెప్పారు. కటారు రాజా అరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భార్య అయిన సావిత్రి బాయి పూలే సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తొండమల్ల బ్రహ్మయ్య, కెవి స్వామి కొండయ్య, తూర్పునాటి గోపాల్, అద్దంకి మధు పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేసివారికి ప్రజల మన్ననలు తప్పవు

విశాలాంధ్ర-తర్లుపాడు : వృత్తిరీత్యా ఏ ఉద్యోగి అయినా అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రజల మన్ననలు తప్పవని మార్కాపురం డివిజన్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కే రాహుల్ పేర్కొన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జెవి సింధుజ ఆధ్వర్యంలో హెల్త్ సూపర్వైజర్ టి సుధాకర్ ప్రమోషన్‌పై వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ వీడ్కోలుసభకు ముఖ్య అతిథులుగా మార్కాపురం డివిజన్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కె రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధాకర్ హెల్త్ అసిస్టెంట్ గా మొదలుకొనిహెల్త్ సూపర్వైజర్ వరకు సుదీర్ఘంగా సుమారు 27 సంవత్సరాలు తన సేవలు వైద్య సిబ్బందికి, ప్రజలకుఅందించడం అమోఘం అన్నారు. సుధాకర్ మంచి క్రమశిక్షణ, వ్యక్తిత్వం, పట్టుదలతో, నిబద్ధతతో తన వృత్తి పట్ల అంకితభావంతో పని చేసే వ్యక్తిఅని అభినందించారు,తాను తర్లుపాడు వైద్యశాలలోమండల వైద్యాధికారిగా పని చేసినంత కాలం తనకువెన్నెముకగా ఉన్నాడని, వివాద రహితుడిగా గ్రామాలలో సామాన్య ప్రజల కాడ నుండి పై అధికారుల వరకు అజాతశత్రువుగా మెలిగాడని కొనియాడారు. ప్రస్తుతం ఈయన హెల్త్ సూపర్వైజర్ పోస్ట్ నుండి మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గా ప్రమోషన్ పై పల్నాడు జిల్లా, మాచర్ల సబ్ యూనిట్ పీహెచ్సీ ఉప్పలపాడుకు బదిలీ అయ్యారన్నారు.

ఎదురాళ్లపాడులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని ఎదురాళ్లపాడు గ్రామంలో మంగళవారం మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుంది అన్నారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ఇంటింటికి సంక్షేమ పథకాలను వాలంటరీ ద్వారా అందిస్తున్నారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసీపీ మండలకన్వీనర్ మోరశంకర్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, స్థానిక సర్పంచి భవాని, ఎంపిటిసి సభ్యులు వెలుగొండ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి చిరుగురి కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పోలయ్య, మండల స్థాయి అధికారులు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బి రోడ్డు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నుండి పామూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి కొత్త ముద్దపాడు వయా కలగట్ల ఆర్అండ్‌బి రోడ్డు మంజూరు చేయాలని మాజీ జెడ్పిటిసి వైఎం ప్రసాద్‌రెడ్డి రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ మరియు ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రత్యమ్మను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆ గ్రామాల్లోని రైతులు పండించిన పంట కనిగిరి పట్టణంలో తరలించి అమ్ముకోవాలంటే రైతులు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినిత్యం వందల మంది విద్యార్థులు చదువుకోవడానికి పాఠశాలకు కళాశాలలకు కనిగిరి వస్తుంటారని వారికి రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉందని తెలిపారు. దీంతోపాటుగా కనిగిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ శిథిలావస్థకు చేరిందని నూతన భవనాన్ని పునర్నించే విధంగా చొరవ చూపాలన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రత్యమ్మ గెస్ట్ హౌస్‌ను పరిశీలించారు.

సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-కనిగిరి : సావిత్రిబాయి పూలే 192వ జయంతి ఉత్సవాలు సందర్భంగా మంగళవారం కనిగిరి బీసీ సంఘం ఉపాధ్యక్షులు మరియు నాయి బ్రాహ్మణ జిల్లా ఉపాధ్యక్షులు డి.చెంచులు సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి విద్యార్థిని మరియు ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని వారు అన్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

విశాలాంధ్ర-గిద్దలూరు : భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 192వ జయంతి వేడుకలు బి.సి. సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం ఘనంగా జరిగాయి. బి.సి. సంఘాల నాయకులు స్థానిక అయ్యప్పస్వామి దేవాలయం వద్ద గల సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందతరేగా రాష్ట్ర గౌడ సంఘ డైరెక్టర్ కంచర్ల కోటయ్య గౌడ్ మాట్లాడుతూ స్త్రీలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలకు చదువు ఒక్కటే ఆయుధం అని 1848 జనవరి 1వ తేదీన పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలలను ప్రారంభించి స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిని సావిత్రి బాయి పూలే అని చెప్పారు. వైసిపి నాయకులు కటారు రాజా అరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భార్య అయిన సావిత్రి బాయి పూలే సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేయడమే కాక మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన మహిళ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొండమల్ల బ్రహ్మయ్య, కె.వి స్వామి కొండయ్య, తూర్పునాటి గోపాల్, అద్దంకి మధు, ఇల్లూరి వెంకటేశ్వర్లు, కొత్తకోట పెద్దిరాజు, నాగరాజు, పాలకవీటి బాలచెన్నయ్య, పి.వెంకటేశ్వర్లు, బి.సి.సంఘాల నాయకులు పాల్గొన్నారు.